




HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 7-02-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# సింగరేణిని స్కాం లకు అడ్డాగా మార్చారు.

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చీరి చింతకు కట్టాలె
- రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని బంద్.. ప్రశ్నిస్తే బూతులు: హరీశ్
- కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీల్లో పనులు సున్నా
- సిగాచి బాధితులకు కోటి పరిహారం ఎగ్గొటిన రేవంత్
- దేవుండ్లపై ఓట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు
- సింగరేణి రేవంత్ జాగీరా? ఆయన బామ్మర్ది సొత్తా?
- సైట్ విజిట్ పేరిట రూ.6 వేల కోట్ల టెండర్లు కట్టబెట్టి,సింగరేణి సొమ్ము దోచుకున్న గజదొంగ రేవంత్‌రెడ్డి
- రేవంత్‌ను ఈ ఎన్నికల్లో కార్మికులే ఫుట్‌బాల్ ఆడుతరు
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు ఫైర్



**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 6 (క్రైమ్ మిర్రర్)**

సింగరేణిని బంగారు బాతులా కాపాడుకోవాల్సింది పోయి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని స్కామ్‌లకు నిలయంగా మార్చారని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం క్యాతనపల్లిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.గతంలో ఏ ప్రభుత్వమూ సింగరేణి అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదని, అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'సైట్ విజిట్' అనే కొత్త విధానాన్ని తెచ్చి ఓబీ కాంట్రాక్టుల్లో వేల కోట్ల అవినీతికి తెరలేపిందని హరీశ్ రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి తన బామ్మర్ది సృజన్ రెడ్డికి సుమారు రూ. 6 వేల కోట్ల విలువైన టెండర్లను కట్టబెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఖరారైన టెండర్లను రద్దు చేసి, 20 శాతం అధిక ధరలకు తన అనుయాయులకు పనులు అప్పగించారని పేర్కొన్నారు. డీజిల్, జిలెటిన్ స్టిక్స్,

మిగతా 2లో

## మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- అధికారులు ఎన్నికల మార్గదర్శకలను తూ.చా తప్పకుండా పాటించాలి
- పిఓ, ఏపీఓ ల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్
- యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

8లో



7లో

## కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధికి ఓటేసినట్టే

- వార్డు కౌన్సిలర్ ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యునిగా ఉండాలి
- నా పదవి త్యాగం వల్లే చండూర్ మున్సిపాలిటీ అభివృద్ధి
- చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

## నాడు పోలింగ్ కేంద్రం... నేడు పిచ్చి మొక్కలతో దర్శనం

- దారిలేక మూతబడిన నర్సయ గూడెం బడి
- పోలింగ్ కేంద్రం మార్పుతో ఓటర్ల కష్టాలు
- పోలింగ్ కేంద్రం.. దూరా భారంతో 5వ వార్డు ప్రజల ఇబ్బందులు
- ఓటు హక్కు వినియోగంపై మహిళలు, దివ్యాంగులు,వృద్ధులకు ఇబ్బందులు
- ఓటింగ్ పై ప్రభావం చూపే అవకాశం
- సమస్య పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి.. ప్రజలు

5లో

# సింగరేణిని స్కాం లకు అడ్డాగా మార్చారు.



నైనీ కోల్, సోలార్ పవర్ రంగాల్లోనూ భారీగా అక్రమాలు జరిగాయని, తప్పు చేయకపోతే సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.

**కార్మికులకు అన్యాయంలో మంత్రి వివేక్ మౌనం ఎందుకు?**

సింగరేణి కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై స్థానిక ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఎందుకు మౌనంగా ఉన్నారని హరీశ్ రావు నిలదీశారు. సింగరేణిలో స్కామ్‌లు జరుగుతుంటే కార్మిక మంత్రిగా వివేక్ ఎందుకు స్పందించడం లేదని, ఇందులో ఆయనకూ వాటా ఉందా అని ఘాటుగా ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో పునరుద్ధరించిన డిపెండెంట్ ఉద్యోగాలు, మెడికల్ బోర్డులను కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించిందని, అనారోగ్యంతో ఉన్న కార్మికులను అన్‌ఫిట్ చేయకుండా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**హామీల అమలులో కాంగ్రెస్ ఘోర వైఫల్యం**

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని హరీశ్ రావు మండిపడ్డారు. నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి ప్రతి మహిళకు రూ.65 వేల బకాయిలు పడ్డాయని ఎద్దేవా చేశారు. కరోనా కష్టకాలంలోనూ కేసీఆర్ రైతు బంధు ఇచ్చారని, కానీ ఫిబ్రవరి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేకపోతోందని విమర్శించారు. వృద్ధులకు ఆసరా పెన్షన్ బకాయిలు పడ్డాయని, తులం బంగారం హామీ ఏమైందని ప్రశ్నించారు.

**'కారు' గుర్తుతోనే అభివృద్ధి**

బాల్క సుమన్ హయాంలో క్యాతన్‌పల్లికి రూ.200 కోట్ల నిధులు మంజూరు చేసి ఫ్లై ఓవర్‌తో సహా పలు అభివృద్ధి పనులు చేపట్టామని హరీశ్ రావు గుర్తుచేశారు. కానీ గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్‌తో గళం కలిపిన సీపీఐ, ఏఐటీయూసీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డి అహంకారాన్ని దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "రెండేళ్ల తర్వాత మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. అప్పుడు ఆగిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేద్దాం" అని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్, చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్, బిఆర్ఎస్,సిపిఐ కౌన్సిలర్ అభ్యర్థులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# దేశంలోని బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల రైతుల జీవితాలు అంధకారంలోకి వెళ్లాయి

**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** దేశంలోని బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల రైతుల జీవితాలు అంధకారంలోకి వెళ్లాయని ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ సచిన్ సావంత్ ఆరోపించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ శ్రీ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశానికి భారీగా ప్రజలు చేరుకోవడంతో ప్రజలను ఉత్తేజపరిచారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై ప్రజల ప్రేమ అనురాగాలను చూస్తుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో 60 డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల భారతదేశ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలందరూ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉందని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గం అంటేనే దేశ కాంగ్రెస్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, మంచిర్యాలను అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతానని ఆయన స్పష్టం చేశారు. మంచిర్యాల కార్పొరేషన్ లో 60 డివిజన్లను గెలిచి కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొసం తన చివరి శ్వాస వరకు పాటుపడతానన్నారు. సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి శాశ్వత ఇళ్ల పట్టాలు త్వరలోనే అందజేస్తామని తెలిపారు. మంచిర్యాల బైపాస్ నుంచి నస్పూర్ పట్టణానికి మరో నూతన రోడ్డు నిర్మాణాన్ని చేపడుతామన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే తాను అనారోగ్యంతో ఉన్నా కూడా ప్రజల కోసం పనిచేస్తున్నానని అన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ కె.హరిత**




**క్రైమ్ మిర్రర్)::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వెబ్ సైట్ అక్రిడిటేషన్ మాడ్యూల్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుండి సమర్పించాలని తెలిపారు

## ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా చర్యలు

- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శాంతినగర్‌లోని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్సైలు, సీఐలు,ఏసీపీలు, డీసీపీతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించి అవసరమైన ఆదేశాలు,సూచనలు జారీ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని,ప్రతి ఓటరు ఎలాంటి భయం,ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టిందని దన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

సిఐటియు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుచేయాలని,విద్యుత్ సవరణ చట్టం 2025, పివిజి రామ్ జి చట్టం,వితరణ సవరణబిల్లు,ఎల్ఐసిలో 100 శాతం విదేశీ పెట్టుబడులు అనుమతించడం లాంటి ప్రమాదకర మైన నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సమ్మె జయప్రదంకై వలిగొండ పట్టణ కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చిన తర్వాత దేశంలో కార్మికసంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని నిరాయుధులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామివేతలకు కార్పొరేట్లకు కార్మికుల శ్రమను, దేశ సంపదను బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమయింది. అందులో భాగంగానే మీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకురావడం జరిగింది.ఈ కోడ్ లు అమలు ప్రారంభిస్తే దేశంలోని 40 కోట్ల సంఘటిత అ సంఘటిత కార్మికుల వారి కుటుంబాలు బ్రతుకులు చితికిపోయేపరిస్థితి తీసుకువచ్చింది. అంతేకాకుండా 2025 శీతాకాల పార్లమెంటు సమావేశాలు ముగిసిన సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం



గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ స్కీమ్ ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపింది. దాంతోపాటు విద్యుత్ సవర్ణ బిల్లును తీసుకువచ్చింది ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి లాంటి చట్టాలను తీసుకువచ్చింది దీనివల్ల రైతులు వ్యవసాయ కార్మికులు పూర్తిగా నష్టపోయే పరిస్థితిఏర్పడుతుంది. ఈ వినాశకరణమైన చట్టాలను బిల్లును రద్దు చేయాలని ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే విధంగా జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశ, అమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జర్పీ జంగయ్య గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ నరసింహ, పోలెపాక శంకర్ గాడి పెళ్లి నరసింహ భూష స్వామి వెంకటేశం చెరుకు అంజయ్య భీమయ్య రాములు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళలో క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఉమ్మడి నల్గొండ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ కూరెళ్ళ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి సహకరించిన దాత కూరెళ్ళ లక్ష్మణ్ కి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ కుమారుడు గడ్డం అశోక్,ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్ యాదవ్, వార్డు మెంబర్లు కొంపెల్లి స్వప్న నాగరాజు,కందుల లక్ష్మమ్మ ,కడెం నాగమణి,తుమ్మలగూడెం యాదయ్య,కన్నెబోయిన అంజయ్య,భాషబోయిన పాండు యాదవ్,వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ,కోరుకొప్పుల మహేష్, భాషబోయిన లింగం యాదవ్, కూరెళ్ళ తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్,బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, హనుమంతుల తిరుమలేష్ యాదవ్,బచ్చు రాధా కిషన్ గుప్తా,అరిగె మహేష్, హనుమంతుల వెంకటేష్ కుమార్,మోతె లక్ష్మారెడ్డి,యాస మహేందర్ రెడ్డి,నార్కట్పల్లి రవి, గంగని శ్రీనివాస్,బండ మహేష్,



ఉప్పల మచ్చగిరి,తుమ్మలగూడ రంగయ్య,నిమ్మనగోటి గణేష్, సభ్యులు కొమ్ము గణేష్,జిట్ట నాగరాజు,బెజ్జంకి శ్రీరామ్, మారుపాక లోకేష్,కత్తుల జలందర్,కొమ్ము నరేష్, తుమ్మలగూడెం వెంకటేష్, తుమ్మలగూడెం గోపి,మాటూరి కృష్ణ,ఉప్పల శ్రీను,ఎరుపుల శ్రీశైలం,కూరెళ్ళ ఉప్పలయ్య, కూరెళ్ళ మణికుమార్, నిమ్మనగోటి నవీన్,బోయిని వినయ్,ఉప్పల రాజు,ఎల్లంకి కుమార్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చేపట్టాలంటు జోనల్ కమిషనర్ కు వినతి పత్రం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** శంషాబాద్ జోన్ బడంగ్ పేట్ సర్కిల్ 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్ అభివృద్ధి కోసం మరియు ప్రజలు ఎదుర్కొంటున్న కాలనీ సమస్యల పరిష్కారం కోసం శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించిన మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగ అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్. ప్రశాంతి హిల్స్ డివిజన్ పరిధిలోని నంది హిల్స్ ప్రాంతంలోని పార్క్ రోడ్డు అభివృద్ధి పనులు, పెండింగ్‌లోని ఇతర అభివృద్ధి పనుల గురించి కమిషనర్ కి వివరించడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించి మా విన్నపంపై స్పందించిన కమిషనర్ పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలు అడిగి తెలుసుకొని పనులు ఆగిపోకుండా పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని, పెండింగ్ లో ఉన్నటువంటి పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని సునీత బాలరాజ్ తెలిపారు.

# కుష్టు వ్యాధి గురించి అవగాహన ప్రచారం ప్రతిజ్ఞ




**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో కుష్టు వ్యాధి అవగాహన ప్రచారంలో బాగంగా ప్రజలకు స్పర్శ్ అవగాహన కల్పించి,మహాత్మాగాంధీ కలలు కన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశం నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోన్న లక్ష్మికిష్టయ్య యాదవ్,సీఎస్ఓ(సూపర్వైజర్) రాకేష్ సింగ్ ,ఏఎన్ఎం విజయలక్ష్మీ,అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి,ఆశావర్కర్లు ఆర్ రజిత, వీఓఏ ఎన్ సరిత రెడ్డి, గ్రామస్తులు తోట్లునూరి ఉమ అంజయ్య గౌడ్, తోటకూరి నవ్య మహేష్, మేడోజు శ్రీనివాసచారి, ఏనుగు భారతమ్మ,తోట్లునూరి భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 16 వార్డులో వెన్ రెడ్డి సంధ్యారాజు ఇంటింటి ప్రచారం

**చౌటుప్పల్.ఫిబ్రవరి 06. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో 16 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్ రెడ్డి సంధ్య రాజు చెయ్యి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి సంధ్య రాజు మాట్లాడుతూ.. 16వ వార్డును అన్ని అన్ని రకాలగా అభివృద్ధి పరిచే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అలాగే ఈ వార్డులో ఇంతకు ముందు ఎన్నికల్లో వెన్ రెడ్డి రాజు గెలిచి చైర్మన్గా ఎన్నికై 16వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు.ఈ మున్సిపల్ ఎన్నికలలో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కానుగుల వెంకటయ్య, శేఖర్, విరమణ యాదయ్య, ఎండి ఖలీల్, ఏసు, ఉడుత రామలింగం, సాయి రాజ్, శ్రీశైలం, వీరమల్ల యాదయ్య, సీపీఐ నాయకులు టంగుటూరి రాములు, బదుల సుధాకర్, మహిళలు పాల్గొన్నారు.



## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు -ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు చండూరులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్,సికిలమెట్ల సాయి, ఈసం శివకుమార్, మహమ్మద్ హర్షద్, బానోతు కిరణ్, సాదక్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు

## పిల్లల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు

**వట్టిమర్తి గ్రామ సర్పంచ్ మేడి శ్రీలత**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామశీ అంగన్వాడి లో శుక్రవారం అక్షరాభ్యాసం సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు గ్రామ సర్పంచి మేడి శ్రీలత గారు చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మేడి శ్రీలత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలే పిల్లలకు అక్షరాలు నేర్పే తొలి బడి అని ఇక్కడే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని చెప్పారు. ప్రభుత్వం అందించే బలవర్ధకమైన ఆహారం పిల్లల శారీరక ఎదుగుదలకు ఎంతో అవసరమని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బెల్లీ భవాని, ఎనిమిదో వార్డ్ మెంబర్ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ , అంగన్వాడి టీచర్ బూరుగు అరుణ, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు



## పని చేసే బాధ్యత నాది ఆశీర్వదించే బాధ్యత మీది



**ఎమ్మెల్యే వేముల వీరేశం**





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 05వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, 03వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గాలి యాదమ్మ లింగయ్య 04వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోనేటి యల్లయ్య, 06వ వార్డు అభ్యర్థి జెర్రిపోతుల సత్యనారాయణ, 02వ వార్డు అభ్యర్థి జడల పూలమ్మ మల్లయ్య మద్దతుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల కోసం పని చేయడం నా బాధ్యత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించడం మీ బాధ్యత" అని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, చిట్యాల మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు మన ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయి. ప్రతి వార్డులో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఇప్పటికే మన ప్రభుత్వంలో పేదలకు సన్నబియ్యం సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాసు, ఏనుగు రఘుమారెడ్డి, మారగోని ఆంజనేయులు,కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనరసింహ , మెట్టు మనోహర్, కెనాల్ శీను, తదితరులు పాల్గొన్నారు

## హామీ నెరవేర్చిన సర్పంచ్ కరంటోతు రాము నాయక్

**విరాళంగా ఇచ్చిన భూమిలో సొంత ఖర్చుతో అంజన్న ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం**

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కడపగండి తండా గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన భూమిని ఏకగ్రీవ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కరంటోతు రాము నాయక్ స్వయంగా భూమి విరాళంగా ఇవ్వగా అదే స్థలంలో ఆంజనేయస్వామి గుడి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఎన్నికల సమయంలో తండా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భక్తిశ్రద్ధలతో, నాణ్యత ప్రమాణాలతో ఆలయాన్ని నిర్మించి అతి త్వరలోనే



తండా ప్రజలకు అంకితం చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ ఆలయం పూర్తయితే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని, భక్తులకు ఇది కేంద్రంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. సర్పంచ్ సొంత భూమి, సొంత ఖర్చుతో ఆలయ నిర్మాణం చేపట్టడం నాయకత్వానికి ఆదర్శంగా నిలుస్తోందని తండా ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**9 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఏర్పుల పరమేష్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీలు తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల పరమేష్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి



కార్యక్రమాలను గడపగడపకు వెళ్లి వివరిస్తున్నారు. 9 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే చిట్యాల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఏర్పుల పరమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

# రంగా లక్ష్మయ్యకు పూలమాల వేసి నివాళులర్పించిన

- ఎమ్మెల్యే వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని 06వ వార్డుకి చెందిన రంగా లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

- 26 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ కె షఫీ



**క్రైమ్ మిర్రర్ వనపర్తి ప్రతినిధి:** వనపర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీలు తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ కె షఫీ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు వెళ్లి వివరిస్తున్నారు. టీచర్స్ కాలనీలో 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే వనపర్తి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఎస్ కె షఫీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

# ఇంటింటి ప్రచారం లో

- 7వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి
- కూరెళ్ల జ్యోతి లింగస్వామి




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మునిసిప్పాలిటి లో ఎలక్షన్స్ లో భాగంగా 7 వార్డు అభ్యర్థిని కూరెళ్ల జ్యోతి లింగస్వామి కారుగుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని సీనియర్ తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ నాయకులు పోలేపల్లి మాధవి సత్యనారాయణ పోకల రాములు ప్రచారం బా రా స 7వ వార్డుకు గత 10 సంవత్సరాలుగా సంవత్సరాలు గా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించింది అనే విషయం మరిచిపోకండి ఓటర్లకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో పోకల రమేష్, పాల చంద్రయ్య, బొజ్జ లింగస్వామి, బూడిద ప్రవీణ్ కుమార్, పాల నవీన్ ,సుంచు లింగయ్య ,పాల ముత్తయ్య ,కూరెళ్ల సురేష్ ,వార్డు ఇంచార్జ్ లు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నాడు పోలింగ్ కేంద్రం... నేడు పిచ్చి మొక్కలతో దర్శనం

- దారిలేక మూతబడిన నర్సయ గూడెం బడిద
- పోలింగ్ కేంద్రం మార్పుతో ఓటర్ల కష్టాలు
- పోలింగ్ కేంద్రం.. దూరా భారంతో 5వ వార్డు ప్రజల ఇబ్బందులు
- ఓటు హక్కు వినియోగంపై మహిళలు, దివ్యాంగులు,వృద్ధులకు ఇబ్బందులు
- ఓటింగ్ పై ప్రభావం చూపే అవకాశం
- సమస్య పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి.. ప్రజలు





**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** గతంలో ఉన్న ప్రాథమిక పాఠశాల నర్సయ్య గూడెం పోలింగ్ కేంద్రాన్నే మరల పునరుద్ధరించాలని నేరేడుచర్ల పురపాలిక పరిధిలోని నర్సయ్య గూడెం 5వ వార్డు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో 41 వ పోలింగ్ కేంద్రంగా ఉన్న పాఠశాల దారి కబ్జా కోరల్లో చిక్కుకొని అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడంతో మెల్లమెల్లగా ముతపడ్డదని నర్సయ్య గూడెం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రం అందరికీ అందుబాటులో ఉంటే వృద్ధులు, గర్భిణీలు మహిళలు స్వేచయుతంగా ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం ఉంటుందని అధికారులు వెంటనే మూతబడ్డ పాఠశాలను తెరిపించాలని, పాఠశాలకు దారి కల్పించాలని కోరారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఇబ్బందుల పాలుకావడం 5వ వార్డు వాసులకు సర్వసాధారణమైంది. ఎన్నికల ముందు నూతన పోలింగ్ కేంద్రం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేస్తుండటంతో అక్కడ కొద్దిమంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవడం పరిపాటిగా మారింది. గతంలో ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అందరూ ఓటర్లు కేంద్రం దగ్గర ఉండటంతో ఓటు శాతం ఎక్కువగా ఉండేది నేడు ఆయా పోలింగ్ బూత్లలో ఉండటం ద్వారా కనీసం వారి పోలింగ్ బూత్లు ఎక్కడ ఉన్నాయో తెలవకపోవడంతో భారీగా తగ్గే అవకాశం ఉంది ఓటు హక్కు వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది.

### పోలింగ్ శాతంపై ప్రభావం దూరంగా ఉన్న పోలింగ్

కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలంటే పలువురు అనాసక్తి చూపుతుండటంతో పోలింగ్ శాతంపై నేరుగా ప్రభావం పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులైతే ఇబ్బందికరంగా అనిపించినా ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోలేని పరిస్థితులు ఉన్నాయి. అధికారులు ఓటర్లకు ఉన్న పలు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎక్కువ సంఖ్యలో ఓటర్లున్న ఆవాస గ్రామాల్లో కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### మహిళలు, దివ్యాంగులు,వృద్ధులకు ఇబ్బందులు

నర్సయ్య గూడెం పరిధిలో చాలా మంది ఓటర్లు కూలీలు, వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారే ఉంటారు. సొంత వాహనాలు లేని పరిస్థితి. రాజకీయ పార్టీల నేతలు వాహనాలు ఏర్పాటు చేస్తే నిబంధనలకు విరుద్ధం. అందుకే అధికారులు సమస్యను గుర్తించడమో, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించడమో చేయాలని పలువురు కోరుతున్నారు. యువకులు ఎంత దూరమైనా వెళ్లి ఓటెయ్యడానికి ముందుకు వచ్చే అవకాశం ఉన్నా.. మహిళలు, వృద్ధు దివ్యాంగుల పరిస్థితి ఏమిటని పలువురు పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

### నర్సయ్య గూడెం పాఠశాల భవనంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

నర్సయ్య గూడెం ప్రాథమిక పాఠశాల భవనంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే ఈ కాలనీవాసులు వందకు వంద శాతం తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. సుమారు 1000 మంది జనాభా ఉన్న 5 వ వార్డుకు స్థానికంగా కేంద్రం పాఠశాల భవనంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని కాలనీవాసులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. లేనియెడల ఎన్నికల రోజున ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి సొంత వాహనాలలో ఓటర్లను ప్రలోభ పెట్టి పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని, దీంతో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదని 5 వ వార్డు ప్రజలు వాపోతున్నారు.

### బడి చుట్టూ పిచ్చి మొక్కలే..


నేరేడుచర్ల మండల పరిధిలోని 5వ వార్డు నర్సయ గూడెం ప్రాథమిక పాఠశాల ఐదేళ్ల కిందట మూతపడింది. ఒకప్పుడు ఈ పాఠశాలలో వందల మంది విద్యార్థులు విద్యను అభ్యసించి ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గడం దారి కబ్జాతో తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించడం ప్రారంభించడంతో వారి సంఖ్య తగ్గుతూ వచ్చింది. విద్యార్థులు లేక భవనం నిరుపయోగంగా మారి చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి అడవిని తలపిస్తోంది.

### అంగన్వాడీ కేంద్రంగా మార్చాలి

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం విద్యార్థులు లేరనే కారణంతో మూసివేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించి, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వాటిని సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ నేటికి అమలుకు నోచుకోలేదు.కొన్ని చోట్ల విద్యార్థులు లేని పాఠశాలల భవనాలను అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తున్నారు. కనీసం భవనాన్ని అంగన్వాడీ కేంద్రంగా మార్చాలని స్థానికులు వేడుకుంటున్నారు.

### కన్నెత్తి చూడని అధికారులు

గతంలో వివిధ పత్రికలో బడికి దారి కల్పించి పాఠశాలను పునరుద్ధరించాలని పదేపదే ప్రచురించినా, స్థానికులు అధికారులకు విన్నవించినా నేటికి అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. ఒకటి రెండు సార్లు అధికారులు వచ్చినా నేటికి పరిష్కారం శూన్యం.





## రాంగ్‌రూట్ డ్రైవింగ్ పై క్రిమినల్ కేసులు.

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ కమిషనర్ డాక్టర్ రమేష్, డీసీపీ శేషాద్రిని రెడ్డి ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వంద ఫీట్ రోడ్, సైబర్ టవర్స్, సీఓడీ, దుర్గం చెరువు, మైండ్ స్పేస్ ప్రాంతాల్లో శ్రీకాంత్ ఆర్ఐ, రాములు ఎస్ఐ, రాంబాబు ఎస్ఐ, టీవీ రావు ఎస్ఐ, రాఘవేందర్ ఆర్ఎస్ఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న ఇరవై నాలుగు ద్విచక్ర వాహనాల డ్రైవర్లను గుర్తించి, వారిలో ఐదుగురిపై మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు చలాన్లకే పరిమితమైన చర్యలను డ్రైవర్లు తేలికగా తీసుకుంటున్నారని, ఇకపై రాంగ్‌రూట్ డ్రైవింగ్‌కు పాల్పడితే తప్పనిసరిగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించినట్లు మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ. శ్రీధర్ కుమార్ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ నాగరాజు తెలిపారు. బాచనబోయిన యాదయ్య తన రెండు లారీలలో అక్రమంగా భద్రాచలం నుండి హైదరబాద్ కి ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తుండగా ఎర్రపహాడ్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనికీలు చేస్తుండగా రెండు లారీలు పట్టుబడ్డాయని తెలిపారు. ఇసుక లారీ లారీలను సీజ్ చేసి బొబ్బల లింగస్వామి, బచ్చనబోయిన యాదయ్య, మర్రి మహేశ్, వెంకట్రావు లపై కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు.

## భువనగిరి మున్సిపాలిటీ 9 వ వార్డు ఇన్చార్జిగా వాకిటి ముమ్మర ప్రచారం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా బొంతుల నర్సింగ్ రావు బరిలో నిలవగా వార్డు ఇన్చార్జిగా వాకటి అనంతరెడ్డి శుక్రవారం వార్డులోని ప్రతి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలని ఓటర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

- పి ఓ, ఏపీఓ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్
- యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు







**చౌటుప్పల్.ఫిబ్రవరి 06. క్రైమ్ మిర్రర్ :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో పిఓ, ఏపీవో శిక్షణా తరగతుల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ భాస్కర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల విధుల నిర్వహణను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికలలో ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూసుకోవడంలో ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత ఉందన్నారు . పోలింగ్ సామగ్రిని ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి బాలెట్ పేపర్స్,పోలింగ్ బాక్సులు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని సూచించారు.ప్రధానంగా పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం,సీల్ వేయడం చాలా ముఖ్యమైన అంశం కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం నిక్ష్పాక్షకంగా ఉండాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అవసరం మేరకే వాడాలి

- జిల్లాలో యూరియా కొరత లేదు
- యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరమైనంత నిల్వలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాలకీడు మండలం లోని జాన్ పాడ్, పాలకీడు గ్రామాలలోని పలు ఎరువుల దుకాణాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ నూతన ఫర్టిలైజర్ యాప్ ఏ విధంగా పనిచేస్తుందో రైతులకు తగు సూచనలు ఇచ్చారు. జిల్లాలో సరిపోను యూరియా నిలువలు ఉన్నాయి కాబట్టి ఎవరికైతే అవసరమున్నదో ఆ రైతులు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని తెచ్చుకోగలరని తెలిపారు. సూర్యా పేట జిల్లా వ్యాప్తంగా ఎక్కడ నుంచి అయినా రైతులు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు అని తెలిపారు. యూరియా యాప్ కి సంబంధించి ఫోన్ నెంబర్ లింకు లేకుండా ఉన్నట్టయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్ర దించి అప్డేట్ చేసుకోవాల్సిందిగా అన్నారు. మోతాదుకు మించి యూరియాని వాడినట్లయితే అనారోగ్య సమస్యలు వస్తాయని రైతులకు తెలియ జేశారు. కాబట్టి వ్యవసాయ యూనివర్సిటీ సూచనలకు అనుగుణంగా ఎంత యూరియా అవసరముంటదో అంతే మోతాదులో వాడాలి అని తెలిపారు .కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పి గోపి, వై శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు



**నూతనకల్: (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో దోమలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి చొరవతో దోమల నివారణకు మందు స్ప్రే కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని వీధులు మురుగు కాల్వలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేకంగా దోమల మందు స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటిని నివారించేందుకు ముందస్తు చర్యలు అవసరమని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ నీరు నిల్వ ఉండకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్,భాశనపెల్లి మల్లయ్య,ఎడ్ల శ్రీనివాస్, కనకం చక్కని, పురం శ్రావణ్ కుమార్,చింతమల్ల నగేష్,మొలుగురి సంధ్యారాణి, గుర్రం అనసూర్య,నాగం మల్లారెడ్డి,మద్దెల శ్రీనివాస్, కాసోజ్ అశోక్, పయ్యావుల సురేష్, పయ్యావుల వీరన్న, గుర్రం ఉపేందర్,బొప్పని వెంకన్న , మద్దెల రంజిత్, కనకం వరుణ్,గుర్రం మహేష్, భాషనపల్లి శ్రీకాంత్,గోడిశాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధికి ఓటేసినట్టే

- వార్డు కౌన్సిలర్ ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యునిగా ఉండాలి
- నా పదవి త్యాగం వల్లే చండూర్ మున్సిపాలిటీ అభివృద్ధి
- చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చండూర్, ఫిబ్రవరి 06(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టే అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు... శుక్రవారం చండూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు... మొదట మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి కోడి శ్రీనివాసులు తో కలిసి ప్రచారం చేశారు... ఆయా వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులని కలుపుకొని గడపగడప ప్రచారంతోపాటు కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం వల్లే చండూర్ మున్సిపాలిటీకి అభివృద్ధి నిధులు వచ్చాయని ఆరోజు మంజూరైన చండూరు పట్టణ ప్రధాన రహదారి మధ్యలోనే వదిలేస్తే రెండు సంవత్సరాలలో మళ్లీ నేనే దాన్ని అభివృద్ధి చేశానని గుర్తు చేశారు... దేవుడు మనకు ఇచ్చిన శక్తిలోనే కొంత పేద ప్రజలకు సేవ చేయాలని మా తల్లి ఎప్పుడు చెప్పుండేదని తన మాతృమూర్తిని గుర్తు చేసుకుంటూ... ఆమె చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది పేదలకు సహాయం చేస్తున్నానన్నారు... ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో సహాయం చేయాలని పిలుపునిచ్చారు... చండూరు మున్సిపాలిటీలో 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను కోరారు... కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ దళితులను గెలిపిస్తే ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు... ఉదయం 10 గంటలకు మొదలైన ఎన్నికల ప్రచారం రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## హఫీజ్పేట్ సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ మరియు యూత్ కాలనీల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో ముఖాముఖి మాట్లాడి, రోడ్డు పనుల నాణ్యతను మరియు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో యువతదే కీలకపాత్ర

- ప్రచారంలో దూసుకుపోతున్న 23 వ వార్డు
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీకర్ గౌడ్.



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ప్రజాసేవపై తపన.. పదవి ఉంటే లభించే క్రేజ్ను దృష్టిలో పెట్టుకొని యువత రాజకీయాల వైపు ఆసక్తి చూపుతున్నారు. పురపాలక ఎన్నికల్లో ఈసారి యువకుడు పోటీ పడుతుండడంతో వనపర్తి 23 వ వార్డుమున్సిపాలిటీల్లో ఓటర్లలో చర్చ మొదలైంది. పట్టణ అభివృద్ధి చేయాలనే ఆలోచనకు అనుగుణంగా యువత రాజకీయ అరంగేట్రం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాజకీయాలలో యువతను ప్రోత్సహించాలని 23వార్డులో శ్రీకర్ గౌడ్ కు టికెట్ కేటాయించడం జరిగింది మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస.రమేష్ గౌడ్ నిస్వార్థ,నీతి,నిజాయితీ,మచ్చలేని నాయకులుగా పేరు తెచ్చుకున్నారు ఆయన కుమారుడు కూడా రాజకీయాల పట్ల ఆసక్తి కలిగి ఎన్నో ఏండ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు 23వార్డు అభివృద్ధి చెందాలంటే తండ్రి పలుస రమేష్ గౌడ్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆశీర్వాదం ఉన్న శ్రీకర్ గౌడ్ ను గెలిపించాలని వార్డ్ యువత గెలిపించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ప్రచారంలో భాగంగా శుక్రవారం యువ నాయకుడు శ్రీకర్ ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమములో పలుస.రమేష్ గౌడ్,రవీందర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి రామచంద్రరెడ్డి, ఎంట్ల.శ్రీను, పెంటయ్య, జయరాములు, అనిపాటి.రాము తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటాలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంపిడిఓ పి.సునీత సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు, వార్షిక పరీక్షల్లో మంచి ర్యాంకులతో ప్రతిభ చాటాలని విద్యార్థులను కోరారు. ఉపాధ్యాయులు శ్రద్ధతో ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని సూచించారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు గ్రామంలో కలకలం

**గుప్త నిధుల కోసం తవ్వకాలు**



**క్రైమ్ మిర్రర, వేములపల్లి ప్రతినిధి:** గతంలో గ్రామంలోని శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం గర్భగుడిలో గుప్తనిధుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు గర్భగుడి గోడకు తవ్వకాలు నిర్వహించిన ఘటన అందరిని ఆశ్చర్యానికి గురిచేసిన విషయం తెలిసింది. ఆ తవ్వకాలు నిర్వహించిన గుర్తుతెలియని వ్యక్తులు ఇప్పటివరకు కూడా దొరకకపోగా, మళ్లీ ఇప్పుడు గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపిన ఘటన వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శుక్రవారం కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంగా.. నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు నుంచి భీమారం వెళ్లే దారి మధ్యలో ఆమనగల్లు గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు పెరుమల్ల కృష్ణయ్యకు చెందిన పత్తి చేనులో పురాతన కాలానికి చెందిన బండపై శివుని శిలాఫలకం చెక్కి ఉన్న బండ ఉంది. ఆ బండపై లిపి కూడా ఉండటంతో అది చారిత్రక ప్రాధాన్యం కలిగినదిగా స్థానికులు భావిస్తున్నారు. ఇటీవల రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల ఆశతో ఆ బండను లేపి తవ్వకాలు చేసినట్లు తెలుస్తోంది. అనంతరం ఆనవాళ్లు బయటపడకుండా మళ్లీ బండను యథాస్థితిలో ఉంచి చుట్టూ మట్టి పోశారని సమాచారం. రైతు కృష్ణయ్య యధావిధిగా తన చేనుకు వెళ్లి పరిశీలించగా బండను లేపిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపించడంతో పాటు చుట్టూ పసుపు, కుంకుమ చల్లిన ఆనవాళ్లు దర్శనమిచ్చాయి. దీంతో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని రైతు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు..

# ఆమనగల్ మున్సిపాలిటీలో గులాబీజెండా ఎగరడం ఖాయం

**సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్ మున్సిపాలిటీలో అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీలు ఇప్పుడు మళ్లీ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు సర్పంచ్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆమనగల్ మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలవాలి అనే నినాదంతో ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. మున్సిపాలిటి పరిధిలో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు పాపిశెట్టి రాము గుప్తా, నేనావత్ పత్యానాయక్, సయ్యద్ ఖలీల్,కవితపంతు నాయక్,పద్మా జగదీష్, యశోధమ్మలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమనగల్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడు అభివృద్ధి మాటలు చెప్పడం హాస్యాస్పదమన్నారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కనీస సదుపాయాలపై కూడా శ్రద్ధ చూపని వారు నేడు ప్రజలకు నీతులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఆమనగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పం లేక పట్టణం వెనుకబడి పోయిందని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి కనిపించిందని వారు స్పష్టం చేశారు.కేవలం విమర్శలకే పరిమితమైన ప్రతిపక్షాలు ఒక్క అభివృద్ధి పనిని కూడా చూపలేకపోతున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి,మాయ మాటలు చెప్పే బీజేపీకి ఓటేస్తే మున్సిపాలిటీ మళ్లీ అంధకారంలోకి వెళ్తుందని హెచ్చరించారు.గతంలో మున్సిపాలిటీలో పాలకవర్గం పనితీరుతో ఆమనగల్ అభివృద్ధికి నోచుకోలేదని, ఆమనగల్‌కు మౌలిక సదుపాయాలు కావాలంటే బీఆర్ఎస్ విజయం తప్పనిసరి అని ప్రజలకు వివరించారు.ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు,మద్దతు దారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- **అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను తూ.చా తప్పకుండా పాటించాలి**
- **పిఓ, ఏపీఓ ల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**
- **యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





**చౌటుప్పల్.ఫిబ్రవరి 06. క్రైమ్ మిర్రర్:** మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర ముఖ్యమైనదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి ఓ, ఏ .పి.ఓ ల శిక్షణ తరగతులలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు చాలా జాగ్రత్తగా ఎన్నికల ప్రక్రియ చేపట్టాలన్నారు. పోలింగ్ సామాగ్రిని ఉదయం 8 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఉండాలన్నారు. పోలింగ్ సామాగ్రి అన్ని ఉన్నాయా లేదా అని పరిశీలించుకోవాలన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ వచ్చాయా లేదా చెక్ చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు సులభంగా ఓపెన్ అవుతున్నాయ లేదా అని ముందస్తుగానే తనిఖీ చేసుకోవాలన్నారు. స్వస్తిక్ గుర్తు, మున్సిపాలిటీలకు సంబంధించిన స్టాంపులు అన్ని వచ్చాయ లేదా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ప్రతి ఒక్క ఓటరు తన ఓటును బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారా లేదా అని పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ రోజున సమయపాలన పాటించడంతోపాటు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత మళ్లీ పోలింగ్ సామాగ్రిని జాగ్రత్తగా తీసుకోవాలి రిసెప్షన్ కౌంటర్ లలో అప్పగించాలని తెలిపారు. ప్రతి పి .ఓ, ఏ.పి.ఓ అధికారి తన బాధ్యతను సమర్ధంగా నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, పి.ఓ లు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి.

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పరికి మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గెలిపి లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ లో శుక్రవారం 18 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేష్ యాదవ్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని,పరిగి మున్సిపల్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన దొంగ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది అని, 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది అని మహేష్ రెడ్డి తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా పరిగిలో మరొకసారి ఎగరబోతుంది అని ధీమా వ్యక్తం చేశారు. అందుకే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్, కౌన్సిలర్ అభ్యర్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డు అభివృద్ధి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ తోనే సాధ్యం



**చౌటుప్పల్. ఫిబ్రవరి 06. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డు అభివృద్ధి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇన్చార్జులు వర్కాల కుమార్ గౌడ్,చెవగోని వెంకటేష్ గౌడ్ లు అన్నారు. వార్డు అభివృద్ధి కోసం చేయి గుర్తుకు ఓటు వేసి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. శుక్రవారం 13వ వార్డులో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుపై ఓటు వేసి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించడంతో వార్డు సమగ్రాభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందుతుందన్నారు.పేద కుటుంబాలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇప్పటికే 13వ వార్డులో సొంతింటి కల సహకారం అందుతుందని గుర్తు చేశారు. అభివృద్ధి కొనసాగాలంటే 13వ వార్డులో వార్డు ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని ఆశీర్వదించాలని ఓటర్లకు తెలియజేశారు.కౌన్సిలర్ గా వారిని గెలిపిస్తే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా దిద్దుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించిన వారు ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# పరిగి మున్సిపాలిటీపై బిజెపి పార్టీ జెండా ఎగురవేయాలి

- **చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**
- **పరిగి మున్సిపాలిటీలో కార్యకర్తలతో కలిసి ప్రచారం**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీపై బిజెపి పార్టీ జెండా ఎగరవేయాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. పరికి మున్సిపాలిటీలోని 8వ,10వ,17వ, మున్సిపల్ వార్డులలో శుక్రవారం కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు, పరిగి అసెంబ్లీ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటి, మల్లేష్ యాదవ్, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థులు ఎనిమిదవ వార్డు ఆంగోతు మహేందర్ బాబి బాయ్, పదవ వార్డు బండలింటి రామచంద్రయ్య, 17వ వార్డు అంతారం సురేఖ, కౌన్సిలర్ అభ్యర్థి జోష్న నాగేశ్వర్ బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.